# పిల్లలకు ప్లాస్టిక్ బాక్సులా... తస్మాత్ జాగ్రత్త

ఇంట్లో బడికి వెళ్లే పిల్లలున్నారంటే చాలు వాళ్ల కోసం ఎన్నో కొనాల్సి వస్తుంది. మళ్లీ అవన్నీ పక్క వాళ్లతో పోలిస్తే ప్రత్యేకంగా ఉండాలని పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా కోరుకుంటారు. ఈ క్రమంలో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు రంగురంగుల టిఫిన్ బాక్సుల్లో లంచ్, స్నాక్స్ పెట్టి స్కూల్‌కు పంపిస్తుంటారు. అయితే ప్లాస్టిక్ అనేది పిల్లల ఆరోగ్యానికి ఎంత హాని కలిగిస్తుందో వాళ్లకు తెలియదు. వేడి, వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ బ్యాక్సుల్లో ప్యాక్ చేయడం వల్ల అందులో కలిసిన హానికరమైన రసాయనాలు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ బాక్సులు పిల్లలకు స్లో పాయిజన్ గా మారుతున్నాయని చెబుతున్నారు. వేడి వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ బాక్సుల్లో పెట్టడం వల్ల ప్లాస్టిక్ విచ్ఛిన్నమై చిన్న చిన్న రేణువులుగా మారుతాయి. దీన్ని మైక్రోప్లాస్టిక్ అని కూడా అంటారు.



### రోగ నిరోధక శక్తికి భారీ ఎఫెక్ట్...


ఇలా రసాయనాలు ఆహారంతో కలవడం ద్వారా పిల్లల శరీరంలోకి ప్రవేశిస్తాయి. దీని కారణంగా పిల్లల రోగనిరోధక శక్తి చాలా బలహీనపడుతుంది. అంతేకాదు అనేక వ్యాధులు చుట్టుముడతాయి. ప్లాస్టిక్ టిఫిన్లలో బ్యాక్టీరియా సులభంగా ఏర్పడుతుంది. కొన్ని హాట్ బాక్సులను సరిగ్గా క్లీన్ చేయకపోవడం వల్ల అందులో బ్యాక్టీరియా పేరుకుపోతుంది. ప్లాస్టిక్ పాత్రను ఎక్కువగా రుద్ది కడగటం వల్ల వాటి పొర ఊడటం మొదలవుతుంది. ఇది ఆహారంలో కలిసిపోవడం వల్ల ప్లాస్టిక్ సులభంగా పిల్లల శరీరంలోకి ప్రవేశిస్తుంది. ప్లాస్టిక్ బదులు పిల్లలకు లంచ్ బాక్స్, స్నాక్స్ బాక్స్ ఇవన్నీ కూడా స్టీల్ పాత్రలను ఉపయోగించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. లేదంటే స్టీల్ కు బదులుగా గ్లాస్ టిఫిన్ కూడా ఇవ్వొచ్చని సూచిస్తున్నారు.

### భవిష్యత్తులో వ్యాధులు తప్పవు...

ప్లాస్టిక్ లో ఉండే కొన్ని రసాయనాలు హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయని వైద్యులు చెబుతున్నారు. దీని వల్ల షుగర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. ఇలా రోజు ప్లాస్టిక్ బాక్సులను ఉపయోగిస్తే థైరాయిడ్ వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. ప్లాస్టిక్ లో ఉండే రసాయనాలు చర్మం అలెర్జీలు వంటి సమస్యలను కలిగిస్తాయి. కొన్నిసార్లు చాలా వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ కంటైనర్లలో ప్యాక్ చేయడం వల్ల ప్లాస్టిక్ కరిగిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్లాస్టిక్ కవర్లలో షాపుల్లో సాంబారు, పెరుగు, కూరలు, చట్నీలు కూడా తీసుకోకూడదు.అయితే నాణ్యమైన ప్లాస్టిక్ వస్తువులు వాడితే అంతగా హాని ఉండదు. మొత్తనికి ప్లాస్టిక్ స్థానంలో స్టీల్, లేదా గ్లాస్ బాక్సులను వాడటం ఉత్తమం అని నిపుణులు చెబుతున్నారు.

# టాయిలెట్‌లో ఫోన్ వాడితే.. ఆ పార్ట్‌కు భారీ ఎఫెక్ట్

స్మార్ట్ ఫోన్... ఇది లేక పోతే కొంతమంది ఊపిరాడదేమో అన్నట్లు ప్రవర్తిస్తారు. ఎక్కడ ఉన్నా... ఎవరితో ఉన్నా.. చేతిలో ఫోన్ ఉండాల్సిందే.ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునేంత వరకు ఎంతోమంది స్మార్ట్ ఫోన్ లేనిదే క్షణం ఉండలేని పరిస్థితికి వచ్చేశారు. చివరికి టాయిలెట్ వెళ్తే కూడా ఫోన్ ఉండాల్సిందే. ఏవైనా ఫోన్ కు సంబంధించిన పనులు ఉంటే కూడా టాయిలెట్ సీటు మీదనే కూర్చుండి చెక్ చేస్తుంటారు. ఇలా బాత్రూమ్ లోనే ఎక్కువ సమయం కేటాయిస్తుంటారు. ముఖ్యంగా యూత్ ఈ లిస్ట్ లో ఎక్కువ ఉంటారు. బాత్రూమ్ లో ఫోన్ వాడటం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి చాలా మందికి తెలియదు. ఇలా ఎక్కువ సేపు టాయిలెట్‌లో ఫోన్‌తో కూర్చుంటే ఆ పార్ట్ పని చేయదని నిపుణులు చెబుతున్నారు.



ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ జీవితంలో ఓ భాగంగా మారింది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునేంత వరకు చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండాల్సిందే. చివరికి బాత్రూమ్ కు వెళ్తే కూడా ఫోన్ తీసుకెళ్తుంటారు. టాయిలెట్ సీటుపై కూర్చొని చాలా మంది వాడుతుంటారు. అయితే మనం టాయిలెటు సీట్ పై ఎక్కువ సమయం గడిపితే ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా టాయిలేట్ రూపంలో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం బాత్రూమ్ లో అస్సలు గడపకూడదట. ఎందుకంటే ఇలా ఎక్కువ సమయం ఒకే భంగిమలో కూర్చున్నట్లయితే అనారోగ్య సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

టాయిలెట్ లో మన శరీరంపై ఫోకస్ పెట్టడం చాలా ముఖ్యం. ఎందుకంటే టాయిలెట్ సీటుపై ఎక్కువ సమయం ఇలా ఒకే భంగమలో కూర్చొంటే నడుముపై అధిక ఒత్తిడి పెరుగుతుంది. దీంతో నడుము నొప్పి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ నొప్పి పెరిగితే సమస్య మరింత ఎక్కువై నిలబడి..నడవలేని స్థితికి చేరుకునే ప్రమాదం కూడా ఉంటుంది. అంతేకాదు కండరాల్లో వాపు, తిమ్మిరి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

టాయిలెట్ సీటుపై కూర్చుని ఉంటే పాయువుపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో వాపు సమస్యలు రావడంతో పాటు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు గురవుతారు. అంతేకాదు ఈ ఒత్తిడి ఫైల్స్ కు దారి తీస్తుంది. దీంతో తీవ్ర అనారోగ్య సమస్యలు కూడా వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఎక్కువ సమయం టాయిలెట్ సీటుపై కూర్చోవడం మంచిది కాదంటున్నారు.

**టాయిలెట్ సీటుపై ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. మీరు అక్కడే మొబైల్ వాడితే..ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందుకే టాయిలెట్‌లోకి వెళ్లేటప్పుడు ఫోన్ తీసుకువెళ్లడం అస్సలు మంచిది కాదు.**





# ఈ సమస్యలు ఎదురైతే.. గుండె జబ్బు ఖాయం

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. మనం తీసుకునే ఆహారం, మన దైనందిన కార్యక్రమాలు మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. ఏదైనా మోతాదుకు మించి తీసుకుంటే మన ఆరోగ్యాన్ని చేజేతులారా నాశనం చేసుకున్నాట్టే. వ్యాయామం చేస్తూ, మంచి ఆహారం తీసుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. శరీరానికి ప్రోటీన్లు, విటమిన్లు కొవ్వులు సరైన మోతాదులో అందాలి. ఇక కొలెస్ట్రాల్ విషయనికొస్తే.. మన శరీరంలో మంచి, చెడు రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటుంది. వాటిలో చెడు కొలెస్ట్రాల్ శరీరానికి హాని కలిగిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగితే ధనమనులను అడ్డుకోవడం ప్రారంభం అవుతుంది. ఇది కరోనరీ హార్ట్ డిసీజ్, స్ట్రోక్, గుండెపోటు వంటి అనేక రకాల గుండె సంబంధిత వ్యాధులను పెంచుతుంది. కాబట్టి అలాంటి సమయంలో దాన్ని అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. కొన్ని రకాల లక్షణాలు కొలెస్ట్రాల్ పెరుగుదలను సూచిస్తాయి. అలాంటి లక్షణాలేవో చూద్దాం.

### హెల్త్ లైన్ రిపోర్టు ప్రకారం..

శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల రాత్రిపూట శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ పెరిగిందనడానికి ఒక లక్షణం. కొలెస్ట్రాల్ ధమనులను అడ్డుకుంటుంది. దీంతో గుండెకు తగినంత రక్తాన్ని పంప్ చేయడం కష్టంగా మారుతుంది. ఇది శ్వాస సంబంధిత సమస్యలను కలిగిస్తుంది.



రాత్రి పూట మరింత అలసటగా, బలహీనతగా అనిపిస్తే ఇది కూడా కొలెస్ట్రాల్ లక్షణం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి పెరిగిన కొలెస్ట్రాల్ రక్తాన్ని పంప్ చేయడానికి గుండెను కష్టతరం చేస్తుంది. దీని కారణంగా శరీరానికి కావాల్సినంత శక్తి లభించదు. దీంతో మీరు తీవ్ర అలసటకు గురవుతారు.

- **రాత్రిపూట ఛాతీ నొప్పి కూడా అధిక కొలెస్ట్రాల్ కు ఒక సంకేతం. నిజానికి చెడు కొలెస్ట్రాల్ ధమనులను అడ్డుకున్నప్పుడు రక్త ప్రసరణ నిరోధిస్తుంది. ఫలితగా ఆక్సిజన్ ఉన్న రక్తం గుండెకు చేరుకోదు. దీంతో ఛాతి నొప్పి వస్తుంది.**
- **చేతులు, కాళ్లలో జలదరింపులు కూడా చెడు కొలెస్ట్రాల్ కు సంకేతం. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల రక్త ప్రసరణ సరిగ్గా జరగదు. దీంతో చేతులు, కాళ్లు జలదరించినట్లుగా అనిపిస్తుంది.**
- **రాత్రిపూట చల్లబడే అరికాళ్లు పెరిగిన బ్యాడ్ కొలెస్ట్రాల్ కు సంకేతం. అధిక కొలెస్ట్రాల్ కారణంగా రక్త ప్రసరణ సరిగ్గా జరగదు. దీని కారణంగా పాదాలు చల్లగా మారుతాయి.**



